తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
09 నవంబర్ 2025
సంపుటి 82
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రుస్తుం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం....

హైదరాబాద్
ఆదివారం
09 నవంబర్ 2025
సంపుటి 82
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## రన్నింగ్ ఆటోలో డ్రైవర్ సరసాలు

- ఆటో నడుపుతూ యువతితో డ్రైవర్ అసభ్య ప్రవర్తన
- సోషల్ మీడియాలో వీడియో వైరల్‌గా మారడంతో వెలుగులోకి ఘటన
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా రంగంలోకి దిగిన చాదర్‌ఘాట్ పోలీసులు
- ఆటో నంబర్‌ను సేకరించి నల్లగొండ జిల్లా వాహనంగా గుర్తింపు
- డ్రైవర్‌పై కేసు నమోదు చేసి గాలిస్తున్నామని వెల్లడి

2

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది : కవిత



- ఫీజు బకాయిలు చెల్లించకుండా బెదిరింపులా అని కవిత ఫైర్
- కాలేజీ యాజమాన్యాల తాట తీస్తామనడం దారుణమని విమర్శ
- మాట తప్పింది మీరు, బంద్‌కు కారణమూ మీరేనని ఆరోపణ

2

## తెలంగాణలో రూ. 60,799 కోట్ల మెగా రోడ్ కనెక్టివిటీ



- హైదరాబాద్-విజయవాడ రహదారిని ఎనిమిది లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేగా విస్తరణ
- 36,000 కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అభివృద్ధి

2

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..

- డిసెంబర్ 19 వరకు కొనసాగనున్న సమావేశాలు
- కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం
- అధికారికంగా ప్రకటించిన కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



తరంగాలు / డెస్క్ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. మొత్తం 19 రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు. శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్రప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. "పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించారు" అని కిరణ్ రిజిజు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో సమావేశాల నిర్వహణకు మార్గం సుగమమైంది.

## 4 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..

- వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం
- ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా
- బెంగళూరు, ఖజురహో, సహారన్‌పూర్, ఢిల్లీకి కొత్త సర్వీసులు
- ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం
- కీలక మార్గాల్లో గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమయం



తరంగాలు / డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బనారస్-ఖజురహో, లక్నో-సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, ఎర్నాకుళం-బెంగళూరు మార్గాల్లో ఈ కొత్త సెమీ-హైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు. ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ వందే భారత్ రైళ్లు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా..

3

## జూబ్లీహిల్స్‌లో
# పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు : మహేశ్ కుమార్ గౌడ్

- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి



తరంగాలు / డెస్క్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక
### - హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు
- మద్యం దుకాణాలు, హొటళ్లు మూసివేత
- నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ విధింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి మించి గుమికూడొద్దు
- ఓట్ల లెక్కింపు రోజు టపాసులు పేల్చడంపై నిషేధం

వివరాలు 2 లో..


## బెంజ్ లో తిరిగే స్థోమత ఉన్నా గంజికే కనెక్ట్ అయ్యాను : జగ్గారెడ్డి




తరంగాలు / డెస్క్: బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

## నల్గొండ జిల్లాలో ఘోర ప్రమాదం..
### పూర్తిగా దగ్ధమైన ఇన్నోవా కారు!

- హైదరాబాద్-విజయవాడ హైవేపై తగలబడిన ఇన్నోవా కారు
- డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో చెలరేగిన మంటలు
- అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డ 8 మంది ప్రయాణికులు
- ప్రమాదంతో జాతీయ రహదారిపై భారీగా నిలిచిన ట్రాఫిక్



తరంగాలు / డెస్క్ తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఈ ఉదయం పెను ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇన్నోవా కారు యూటర్న్ తీసుకునే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఆ వేగానికి కారు రోడ్డుపైనే పల్టీలు కొట్టింది. వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగి కారు మొత్తానికి వ్యాపించాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రయాణికులు అప్రమత్తమై కారులో నుంచి బయటకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కానీ, అప్పటికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కారును రోడ్డుపై నుంచి తొలగించే వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారా?
### - కొనుగోలుదారులకు సెబీ అలర్ట్



- డిజిటల్ గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
- కొన్ని సందర్భాలలో ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్న సెబీ
- కొన్ని సంస్థలు సెబీ పరిధిలోకి రావని స్పష్టీకరణ

వివరాలు 2 లో..

# 4 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన మోదీ..

మొదటిపేజీ తరువాయి..
ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు. "వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

కొత్త రూట్ల వివరాలు:

బనారస్–ఖజురహో: ఈ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది. దీనివల్ల ప్రస్తుతం ప్రత్యేక రైళ్లలో పడుతున్న సమయం కన్నా 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

లక్నో–సహరాన్‌పూర్: ఈ మార్గంలో ప్రయాణ సమయం సుమారు గంట వరకు తగ్గనుంది. లక్నో, బరేలీ, మొరాదాబాద్, సహరాన్‌పూర్ ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పవిత్ర నగరమైన హరిద్వార్‌కు వెళ్లేవారికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుందని అధికారులు వివరించారు.

ఫిరోజ్‌పూర్–ఢిల్లీ: పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, పాటియాలా వంటి కీలక నగరాలను దేశ రాజధాని ఢిల్లీతో వేగంగా అనుసంధానించే ఈ రైలు, ప్రయాణ సమయాన్ని 6 గంటల 40 నిమిషాలకు తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సర్వీస్ దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది.

ఎర్నాకుళం–బెంగళూరు: దేశంలోని రెండు ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలైన ఈ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ వందే భారత్ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

## - హైదరాబాద్ సీపీ కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి..
తరంగాలు / డెస్క్ : జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# రన్నింగ్ ఆటోలో డ్రైవర్ సరసాలు..

మొదటి పేజీ తరువాయి..
తరంగాలు / డెస్క్
హైదరాబాద్ నగరంలో ఓ ఆటో డ్రైవర్ నిర్వాకం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యువతిని పక్కన కూర్చోబెట్టుకుని, రొమాన్స్ చేస్తూ ప్రమాదకరంగా ఆటో నడిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. బాధ్యతారహితంగా ప్రవర్తించిన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు.

శుక్రవారం మలక్‌పేట నల్లగొండ చౌరస్తా నుంచి చాదర్‌ఘాట్ వంతెన మీదుగా వెళ్తున్న ఓ ఆటో డ్రైవర్, తన పక్కన కూర్చున్న యువతితో అసభ్యకరంగా ప్రవర్తించాడు. రద్దీగా ఉండే రహదారిపై ఆటో నడుపుతూనే ఆమెతో సరసాల్లో



మునిగిపోయాడు. వెనుక వస్తున్న ఇతర వాహనదారులు ఈ దృశ్యాలను తమ ఫోన్లలో చిత్రీకరిస్తున్నా అతను ఏమాత్రం పట్టించుకోలేదు.

ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించడంతో చాదర్‌ఘాట్ పోలీసుల దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన పోలీసులు, ఆ మార్గంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుటేజీల సహాయంతో ఆటో నంబర్‌ను గుర్తించి, రిజిస్ట్రేషన్ వివరాలను సేకరించారు. ఆ వాహనం నల్లగొండ జిల్లాకు చెందినదిగా నిర్ధారించుకున్నారు.

ప్రస్తుతం ఆటో, డ్రైవర్ ఆచూకీ కోసం గాలిస్తున్నామని చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ కేబీ మురారీ తెలిపారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని, త్వరలోనే అతడిని అదుపులోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ స్థానిక పోలీసులను ఆదేశించారు.

# సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది

## – కవిత తీవ్ర విమర్శలు

మొదటి పేజీ తరువాయి..
తరంగాలు / డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలను "తాట తీస్తా, తొక్కుతా" అంటూ సీఎం హెచ్చరించడాన్ని ఆమె తప్పుబట్టారు. సీఎం వాడిన భాష వీధి రౌడీలు కూడా సిగ్గుపడేలా ఉందని ఘాటుగా విమర్శించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన కవిత, హన్మకొండలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.

ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని,



వారి తరపున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

# తెలంగాణలో రూ. 60,799 కోట్ల మెగా రోడ్ కనెక్టివిటీ



తరంగాలు / డెస్క్ :
రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన దిశగా తెలంగాణ ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకుంది. రోడ్ల నిర్మాణం, వాటి మరమ్మతులు, కొత్త మార్గాలను అందుబాటులోకి తీసుకుని రావడం, మారుమూల ప్రాంతాలకూ ఈ సౌకర్యాన్ని కల్పించే దిశగా ముందడుగు వేసింది. దీనికోసం వేల కోట్ల రూపాయలను వ్యయం చేయనుంది. 2026 నాటికి ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసే దిశగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. తెలంగాణ రోడ్డు మౌలిక సదుపాయాలను సమగ్రంగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 60,799 కోట్ల భారీ ప్రణాళికను ఆమోదించారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అతిపెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టు. ఈ బృహత్తర కార్యక్రమం తెలంగాణను బహుళజాతి సంస్థలకు కేంద్రంగా మారుస్తుందని, లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రణాళికలోని ప్రధానాంశాలలో ఒకటి.. హైదరాబాద్–విజయవాడ రహదారిని ఎనిమిది లేన్ల ఎక్స్‌ప్రెస్‌వేగా విస్తరించడం. ఈ ప్రాజెక్టుకు రూ. 10,400 కోట్లు కేటాయించారు. ఇది ఈ రెండు ప్రధాన నగరాల మధ్య మెరుగైన కనెక్టివిటీని కల్పిస్తుంది. మరో కీలకమైన ప్రాజెక్టు రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్). దీనిని రూ. 36,000 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇది తెలంగాణ రవాణా, ఆర్థిక వ్యవస్థలో ఒక ముఖ్యమైన మలుపు కానుంది. ఇది కాకుండా, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) ప్రాజెక్టుకు రూ. 11,399 కోట్లు కేటాయించారు. దీనికి సంబంధించిన టెండర్లను త్వరలో ఆహ్వానించనున్నారు. అలాగే- కనెక్టివిటీ లేని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. జిల్లా అంతటా సమాన అభివృద్ధిని నిర్ధారించడానికి సింగిల్ లేన్ రోడ్లను డబుల్ లేన్ హైవేలుగా కూడా అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ కార్యక్రమం కింద చేపడుతున్న ముఖ్యమైన మార్గాల్లో మన్ననూర్ నుండి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల మేర రూ. 8,000 కోట్లతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ఒకటి. పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతం గుండా వెళ్లే ఈ మార్గం పర్యాటకాన్ని, ప్రవేశ సాధ్యతను మెరుగుపరుస్తుంది. హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ' నుండి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు రూ. 20,000 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మారుస్తుంది. అదే సమయంలో 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించాలని రాసిన లేఖకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల పురోగతికి ఇది మరో మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు.

# డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారా..?

## - కొనుగోలుదారులకు సెబీ అలర్ట్



మొదటి పేజీ తరువాయి..
తరంగాలు / డెస్క్ :
డిజిటల్ గోల్డ్ కొనుగోలుదారులకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక సూచన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే బంగారం ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇన్వెస్టర్లకు సూచించింది. బంగారంపై పెట్టుబడుల కోసం ఇటీవలి కాలంలో చాలామంది డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతున్నారు. తమ మొబైల్ ఫోన్ ద్వారా కొనుగోలు చేసే అవకాశం ఉండటంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువ మంది మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో సెబీ కీలక ప్రకటన చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కొనుగోలు చేయడం వల్ల కొన్ని సందర్భాలలో ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఒక ప్రకటన విడుదల చేసింది. కొన్ని డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు పెట్టుబడిదారులకు డిజిటల్ గోల్డ్ లేదా ఈ–గోల్డ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, భౌతిక బంగారంలో పెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ప్రాచుర్యం పొందిందని, అటువంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు సెబీ నియంత్రణ పరిధిలోకి రావని తెలిపింది. ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కానీ కావని, కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదని స్పష్టం చేసింది. అవి పూర్తిగా సెబీ వెలుపల పనిచేస్తాయని అన్నారు. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోకి పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ వర్తించవని తన ప్రకటనలో తెలిపింది.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





పర్వతగిరి, 8 నవంబర్, తరంగాలు: రైతులు పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పర్వతగిరి మండలం మాల్యా తండా, ఏనుగల్లు, చౌటపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు? స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారంలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు వదలకుండా అర్హులైన రైతులందరి నష్ట వివరాలు రేపు సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నల్లబెల్లి, నవంబర్ 8, తరంగాలు: తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని శనివారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. పార్టీ నేతలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన తిరుపతి రెడ్డి, రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పాలన సాగుతున్నదని, పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలిసి సీఎం నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎన్ఎస్‌యుఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు బేతి భరత్, ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్య భావుసింగ్, మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ చరణ్ సింగ్, మండల కార్యదర్శి మామిండ్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల రవి, నాయకులు గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు పేరు పెట్టాలి

### - ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 0 8, తరంగాలు: కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 19వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి అని కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ మహనీయుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చరిత్ర ఈ భూమి ఉన్నంతవరకు ఉంటుందని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను కనుమరుగు చేయాలనుకోవడం సమంజసం కాదని ఆయన అన్నారు.భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఉన్నతమైన కుటుంబంలో జన్మించినప్పటికీ వెట్టి చాకిరి, బండ్ల ముందు పరిగెత్తే బడుగు జీవుల కొరకు తన జీవితాన్ని ధారబోసిన అగ్ని కణం భీమ్ రెడ్డి అని ఆయన అన్నారు.స్వాతంత్ర పోరాట యోధుడు తెలంగాణ సాయుధ పోరాట మొదలు నుండి చివరి వరకు వెనుదిరిగని వీరుడు ఆయనే భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ కౌలు చేసుకుంటున్న పొలం ధాన్యాన్ని ఇసునూరి దొర భూస్వామి గుండాలు ఐలమ్మ పొలం ధాన్యాన్ని అక్రమంగా తీసుకుపోతుంటే భీమ్ రెడ్డి,ఓంకార్ దళం అడ్డుకొని ధాన్యం బస్తా తన భుజం మీద పెట్టుకొని ఇంటికి చేర్చిన ధైర్యశాలి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు. తెలంగాణ భూస్వాములు, కాసిం రాజ్వి రజాకార్లు నవాబ్ సైన్యాలు ప్రజలపై చేస్తున్న ఆగడాలను ఎదిరించిన మహనీయుడని అన్నారు .భీమ్ రెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు లేక కరువు ప్రాంతంగా మారిన దృశ్యాలను పార్లమెంటులో శా-సనసభల్లో ప్రభుత్వాలని నిలదీసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రెండో దశ ఎస్సారెస్పీ కాలువ ద్వారా తాగునీరు, సాగునీరు అందించాలని పోరాటం చేసి సాధించిన నాయకుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి. రెండో దశ కాలువ ద్వారా నాలుగు లక్షల 35 వేల ఎకరాల భూమికి సాగునీరు అందే విధంగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేత శంకుస్థాపన మైలారం వద్ద ప్రారంభోత్సవం చేయించిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితము ఈరోజు కరువు కాటకాలు లేని రాష్ట్రంగా రైతుల బాగు కొరకు కృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు.ఏ పోరాటం చేయని రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్సారెస్పీకి ఎట్లా పెడతారు. చరిత్రను కనుమరుగు చేయాలను కుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనమై మిగిలిపోతారని అని ఆయన అన్నారు .తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకొని ఇప్పటికైనా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరుతో ఇచ్చిన జీవోను క్యాబినెట్ ఉపసంహరించాలని డిమాండ్ చేసినారు.భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రెండో దశ పేరు పెట్టాలి. సూర్యాపేట జిల్లాకు బిమిరెడ్డి సూర్యాపేట జిల్లాగామార్చాలి. హైదరాబాదు నడి ఒడ్డున ట్యాంక్ బండ్ వద్ద భీమ్ రెడ్డి విజ్ఞాన భవనాన్ని,భీమ్ రెడ్డి శృతి వనాన్ని నిర్మించాలని డిమాండ్ చేసినారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుల్లోజు రామ్మోహన్ చారి, ఏఐసిటియు కార్మిక సంఘం నాయకులు నేరడ వీరస్వామి, దుగ్గిరాల వెంకన్న, వల్లందాస్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షులుగా జాటోత్ రాజేందర్ నాయక్



ఖానాపురం,నవంబర్ 08, తరంగాలు : ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారం ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా జాటోత్ రాజేందర్ నాయక్,ఉప అధ్యక్షులు జాటోత్ భద్రు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాటోత్ యాకూబ్ నాయక్,జాటోత్ వాసురాం నాయక్,కో కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్,అజ్మీరా శీను నాయక్ జాటోత్ రాజ్ కుమార్ నాయక్,అంగోత్ అశోక్ నాయక్,జాటో త్ జోహార్ లాల్ నాయక్,జాటోత్ ఎల్లయ్య నాయక్,జాటోత్ రాజు నాయక్,అజ్మీర రాజు నాయక్,నరసింహ నాయక్,రాజు నాయక్, జాటోత్ గోవిందు నాయక్,జాటోత్ రవీందర్ నాయక్,లావుడియా కుమార్ స్వామి నాయక్



తండా వాసులు పాల్గొన్నారు.

# చిన్నారి దీక్షితను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి,నవంబర్ 8, తరంగాలు: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గొల్లపల్లె గ్రామంలో నూతన వస్త్రలంకరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన కడ్దూరి రాజు%-%గీత దంపతుల కుమార్తె దీక్షిత నూతన వస్త్రలంకరణ ఫంక్షన్‌లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారిని ఆశీర్వదించిన ఆయన, దీక్షితకు విజ్ఞానవంతమైన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెండెం రామానంద్, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన తుమ్మల యుగందర్



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 8,తరంగాలు :నూతన వధువరులను తుమ్మల యుగందర్ ఆశీర్వదించారు.ఖమ్మం నగరం నాయుడుపేట లోని పి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన దార రాము-హైమ దంపతుల కుమార్తె సుష్మా-సతీష్ ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు కొప్పుల రామారావు, దమళ్ళ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలు సైకిల్ పై సందర్శించిన టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 0 8, తరంగాలు: స్థానిక పట్టణ కేంద్రంలో ఉదయం 5 గంటల నుండి నందమూరి నగర్, తీగల సత్యనారాయణ కాలనీ, జగన్ కాలనీ, సిగ్నల్ కాలనీ, ధర్మన్న కాలనీ, స్థానిక సీఐ ఉదయం నుండి ప్రజలతో మమేకమై కాలనీలో ఉండే సమస్య లను ఆరా తీస్తూ సైబర్, వెహికల్ దొంగలు ఉదయం పూట మహిళలు ఊడ్చే సమయంలో, మెడలో పుస్తెలతాడులు తెంపుకొని వెళుతున్నారు, కాబట్టి మహిళలకు తగు జాగ్రత్తలు సూచనలు తెలియజేస్తూ, కొన్ని చోట్లలో నందమూరి నగర్, ధర్మన్న కాలనీలో, కాలనీవాసులతో మాట్లాడి త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ప్రజల సహకారం ఉంటే తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సిఐ అన్నారు.

# పదవి విరమణ అభినందన సన్మాన మహోత్సవం

## - డేగల వెంకటనారాయణ కు ఆర్థిక శుభాకాంక్షలు



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్. 08, తరంగాలు : గత 33 సంవత్సరాలుగా గిరిజన గురుకుల విద్యాసంస్థల యందు అసిస్టెంట్ సెక్రెటరీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి తోటి ఉద్యోగులు, విద్యార్థుల పట్ల మంచి ప్రవర్తనతో నిస్వార్థంగా, విధులు నిర్వర్తించి అందరి మన్ననాలను పొంది నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న వెంకటనారాయణ కి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 8, (తరంగాలు) ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకను, ఘనంగా నిర్వహించినా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ అన్నేబోయిన బిక్షపతి హాజరై కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసారు. మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నేబోయిన బిక్షపతి తాటికాయల రాజేందర్ మాట్లాడుతూమన ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, ఏ ముఖ్యమంత్రి చేయని ,సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సమయపాలన పాటిస్తూ తెలంగాణ ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ మాజీ వైస్ చేర్మెన్ మారపెల్లి ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షులు నీలం సారంగం, మంచాల అనిల్, మాజీ ఎంపీటీసీ జ్యోతి యాకన్న,తోట శంకర్, తాటికాయల ఎల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకులు కుల్ల రాజు మాజీ సర్పంచ్ బానోత్ లచ్చిరాం నాయాక్ మాజీ ఉప సర్పంచ్ సింగారపు వెంకట నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పట్టపురి కృష్ణ ఎండి దస్తగిరి ఎండి మహబూబ్ అలీ అరకాల సోమశేఖర్ మారపెల్లి బాబు నంచర్ల కోటి తాటికాయల యాకయ్య బానోత్ రవి బైరి అనిల్ గుడ్డేటి ఎల్లయ్య తాటికాయల కర్రే సాయిలు ఇల్లందల యాకనాథం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## - బిజెపి రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు



పరకాల నవంబర్ 08 తరంగాలు : పరకాల మండలంలోని పోచారం గ్రామానికి చెందిన కూసగొనె మహిపాల్ ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్, సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి జె రాజేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు ఎస్ భాస్కర్, మండల కార్యదర్శి కె రమేష్, మండల కోశాధికారి ఎదునూరి లింగయ్య, కె వీరాస్వామి, ఎస్ సంతోష్, మాజీ సర్పంచ్ లు ఏ సురేష్, బాపిరెడ్డి, నాయకులు ఓదెలు, సాంబయ్య, సదయ్య, క్రాంతి యాదవ్, మొగిలి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,8 నవంబర్, తరంగాలు: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ,డిఆర్డిఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మహిళా శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు, గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్డ్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 -26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లై పార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నశా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత,జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓ లు మధురిమ, విద్య, సఖి, చైల్డ్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి..



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్.08, తరంగాలు: కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని, గ్రామ-స్థాయిలో పార్టీ కార్యకర్తలు ఐక్యతతో ఉండాలని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయాలని, మన ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్, పిసిసి సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, బండారు వెంకన్న,రావుల మురళి, బండారు దయాకర్, బనిశెట్టి వెంకటేష్ ,గంట బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, డోనికేని యుగంధర్, పోడేటి దినేష్ ,గంట కవిత, అనూష, శిరీష ,శ్యామ్ ,యాకన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడే మహా గొప్ప నాయకుడు





పరకాల నవంబర్ 08 తరంగాలు: పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల నియోజవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ముఖ్యంగా ప్రజల పాలన ప్రజా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం, కళ్యాణ లక్ష్మి, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు ప్రతి ఒక్కరికి కుటుంబాలకు సన్న బియ్యం, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, రెండు వందల యూనిట్ ఉచిత విద్యుత్, ఆరువై వేల ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం కలగాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్రాంత లక్ష్య సాధకుడు సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి
- మండల కేంద్రంలో సీఎం జన్మదిన వేడుకలు



శాయంపేట నవంబర్ 08 తరంగాలు : ఎన్ని అవరోధాలు ఎదురైనా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం ఓ జడ్పీటీసి స్థాయి నుంచి సీఎం పీఠాన్ని అధిరోహించిన లక్ష్యసాదకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం సీఎం జన్మదిన సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిపక్షాలు ప్రభుత్వం కూలిపోవాలని ఎన్ని కుట్రలు చేసినా, సీనియర్ లు అయిన తన సహచర మంత్రులకు స్వేచ్ఛనిచ్చి, సమన్వయం చేసుకుంటూ రెండేళ్లుగా పాలన కొనసాగిస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉన్న రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏకకాలంలో 22వేల కోట్ల రుణమాఫీ చేశారని, వరి వేస్తే ఉ రే... అన్న గత ప్రభుత్వ ప్రకటనలను పక్కనపెట్టి, వరి పండించిన రైతులకు 500 బోనస్ తో సహా చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. క్రమక్రమంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమానికి పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉంటూ ఈ రాష్ట్రానికి మరో 10 ఏళ్లు సేవలందించాలని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సంగెం నవంబర్ 8 తరంగాలు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి 56వ, పుట్టిన రోజు వేడుకలు సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల అధికార ప్రతినిధి జనగం రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్పల్లి రమేష్ ,వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య ,మాజీ జెడ్పీటిసి గుగులోతు వీరమ్మ ,మండల ఉపాధ్యక్షులు గోపతి కట్టయ్య, యూత్ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి యాదవ్ జగన్నాథచారి, గుల్లపల్లి చంద్రశేఖర్ బాషిపాక సదయ్య, సురేందర్, జున్ను యాకయ్య, గుండేటి రాజేష్, పెంతల ప్రతాప్ రెడ్డి, గుండాల మొగిలి, మల్లికార్జున్ నాగరాజు, పాల్గొన్నారు

# ఎర్రగడ్డ ప్రచారంలో పాల్గొన్న వన్నాల వెంకట రమణ



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 8,తరంగాలు : జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బీజేపీ అభ్యర్థి లంకెలా దీపక్ రెడ్డి తో పాటు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం ఎర్రగడ్డ ప్రాంతంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ – రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ పార్టీ అభ్యర్థి లంకెల దీపక్ రెడ్డి తో ఇంటింటి ప్రచారంలో పాల్గొని దీపక్ రెడ్డి ని భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ప్రజలను కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వరంగల్ నుండి విచ్చేసిన కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రాజనిష్ నేత , బీజేవైఎం కార్యదర్శి రాజేష్ , మాజీ 21 వ డివిజన్ అధ్యక్షులు భవాని శంకర్ , నవజీవన్, వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చంద్రశేఖర్ ను సన్మానించిన వన్నాల వెంకటరమణ



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 8,తరంగాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ లోని రాయల్ గార్డెన్స్ పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం బూత్ కమిటీ మరియు శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘటన మంత్రి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘటన మంత్రి చంద్రశేఖర్ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, గౌతమ్ రావు , వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ , కొండేటి శ్రీధర్ , వరంగల్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ పబ్లిక్ స్కూల్ భీమారం ఆచార్యుడు గుడికందుల వంశీకి విశిష్ట గౌరవం




వరంగల్ ప్రతినిధి, నవంబర్ 8, తరంగాలు : భీమారం డైమండ్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయుడు గుడికందుల వంశీ ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ (ఐటి ఓ) నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025-26 కార్యక్రమంలో బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 4న ముంబైలో జరిగింది. ఈ అవార్డును మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ కిరణ్ బేది ప్రదానం చేయగా, కార్యక్రమానికి ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.






# పేకాట ఆడుతున్న 11 మంది అరెస్ట్



నయా తెలంగాణ న్యూస్ / సంగారెడ్డి, నవంబర్ 8 : పేకాట ఆడుతున్న 11 మందిని శనివారం జహీరాబాద్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. జహీరాబాద్ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న హైదరాబాద్ గ్రామా శివారులో కొంతమంది పేకాట ఆడుతున్న సమాచారంలో ఆకస్మికంగా దాడి చేసి 11 మంది వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి రూ. 40,150/- నగదు, 4 మోటార్ సైకిల్ ను , 14 సెల్ ఫోన్స్ ను, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

# జాతీయ సాయిలో మెరిసిన ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ ఉపాధ్యాయుడు డంచెనాల రాకేష్




హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 8,తరంగాలు: హన్మకొండ ఎస్.ఆర్ ప్రైమ్ స్కూల్ కి చెందిన ఐఐటీ మ్యాథమెటిక్స్ టీచర్ డంచెనాల రాకేష్ జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ముంబైలో జరిగిన ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ (ఐటిఓ) ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025-26 కార్యక్రమంలో ఆయనకు బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. ఈ అవార్డును మాజీ ఐపీఎస్ అధికారి డా. కిరణ్ బేడీ స్వయంగా ప్రదానం చేయగా, కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ పాల్గొన్నారు. విద్యార్థులలో ఆలోచనాత్మకతను, గణితంపై ప్రేమను పెంచడమే నా లక్ష్యం. ఈ అవార్డు నా బోధనలో కొత్త ఉత్సాహాన్ని తెచ్చిందని డంచెనాల రాకేష్ తెలిపారు. రాకేష్ అనేకమంది విద్యార్థులను ఐఐటీ, నిట్ వంటి ప్రముఖ సంస్థల్లో చేరేలా మార్గనిర్దేశం చేశారు. ఆయన కృషిని గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక గౌరవం లభించింది.

# యోగాసన పోటీల్లో మెరిసిన పుస్కోస్ స్కూల్ పాఠశాల విద్యార్థులు








వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 8,తరంగాలు: యోగాసనా పోటీల్లో ఫుస్కోస్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో యోగ అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసనా ఛాంపియన్ షిప్ 2025లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 400 వందలమంది విద్యార్థులు పాల్గొనగా జిల్లా నుండి 46 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగపోటీలకు ఎంపిక అయ్యారని అందులో వర్ధన్నపేట ఫుస్కోస్ హై స్కూల్ నుండి 10 మంది పాల్గొనగా 8 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల బాలికల విభాగంలో జోగుల శ్రీ శర్వానంది,బాలుర విభాగంలో నవ్విద్ పాషా, 10 సంవత్సరాల నుండి 12 సంవత్సరాల బాలుర విభాగంలో చిట్యాల రిత్విక్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రేపు జరిగే ఎస్.ఎం.పి యూనివర్సల్ స్కూల్ రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఫుస్కోస్ స్కూల్ వ్యాయమ ఉపాధ్యాయుడు అన్నెపు రాజేంద్రం తెలిపారు. పోటీలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి కమలాకర్ , ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి,ఉపాధ్యాయుల జన్ను రాజు లు అభినందించారు.

MOVIES TIME
ఆదివారం 09, నవంబర్ 2025
తరంగాలు

# రాజమౌళి మార్క్ విలన్.. భయపెడుతున్న 'కుంభ' ఫస్ట్ లుక్!



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంబినేషన్ ఎస్.ఎస్. రాజమౌళి–సూపర్ స్టార్ మహేశ్ బాబు. వీరిద్దరి కలయికలో రాబోతున్న భారీ చిత్రం 'ఎస్ఎస్ఎంబీ29' (వర్కింగ్ టైటిల్) నుంచి ఓ క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది.

ఈ చిత్రంలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన లుక్ అత్యంత క్రూరంగా, భయంకరంగా ఉంది. దీన్ని బట్టి చూస్తే, ఈ చిత్రంలో మహేశ్ బాబుకు దీటైన ప్రతినాయకుడిగా పృథ్వీరాజ్ నటించనున్నట్లు స్పష్టమవుతోంది. ఆయన పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఫస్ట్ లుక్‌తోనే రాజమౌళి చెప్పకనే చెప్పారు.

ఈ నెల 15న ఈ సినిమాకు సంబంధించి 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్‌లో సినిమా టైటిల్ లేదా ఇతర వివరాలు వెల్లడిస్తారని అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఆ ఈవెంట్‌కు ముందే ఇలా సడన్‌గా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి రాజమౌళి అందరికీ పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఈ ఒక్క లుక్‌తో సినిమాపై ఉన్న అంచనాలు రెట్టింపయ్యాయి.

# రాజ్ నిడిమోరుతో సమంత

## - వైరల్ అవుతున్న కొత్త ఫొటో!



స్టార్ హీరోయిన్ సమంత పెట్టిన ఓ ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేయడంతో, వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై మరోసారి ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే, ఈ ఫొటోకు ఆమె జతచేసిన క్యాప్షన్, రాసిన నోట్ చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా సమంత, రాజ్ నిడిమోరు మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న కొన్ని ఫొటోలు బయటకు రావడం ఈ వదంతులకు మరింత బలం చేకూర్చింది. ఇదే సమయంలో రాజ్ నిడిమోరు భార్య సోషల్ మీడియాలో స్పందించిన తీరు కూడా ఈ ప్రచారానికి ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో తాజాగా సమంత షేర్ చేసిన ఫొటో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫొటోకు "కుటుంబం, స్నేహితులతో కలిసి ఉన్నాను" (%ాబతీతీశీబఅనవస ఎఎ టతీఱవఅం ఖఅఎ ఝఎఅశ్రీఎ%) అని సమంత క్యాప్షన్ ఇచ్చారు. దీంతో పాటు తన కెరీర్ ప్రయాణం గురించి ఓ సుదీర్ఘమైన పోస్ట్ రాశారు. "గడిచిన ఏడాదిన్నర కాలంలో నా కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన అడుగులు వేశాను. రిస్క్ తీసుకుంటూ, నా అంతర్ దృష్టిని నమ్ముతూ ప్రయాణంలో ఎన్నో నేర్చుకుంటున్నాను. ఈ రోజు, నేను సాధించిన చిన్న విజయాలను వేడుక చేసుకుంటున్నాను" అని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, "నేను కలిసిన వారిలో అత్యంత ప్రతిభావంతులు, కష్టపడి పనిచేసే నిజాయతీపరులతో పనిచేస్తున్నందుకు చాలా కృతజ్ఞతగా ఉంది. బలమైన నమ్మకంతో ఉన్నాను, ఇది ఆరంభం మాత్రమే" అని సమంత తన పోస్టులో వివరించారు. వదంతులు ఎలా ఉన్నా, సమంత తన పోస్టులో వృత్తిపరమైన విజయాలు, తనకు మద్దతుగా నిలిచిన వారి గురించే ప్రస్తావించడం గమనార్హం. దీంతో ఈ ఫొటోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

# నా పేరుతో మోసాలు, జాగ్రత్త..

## హీరోయిన్ రుక్మిణి వసంత్ హెచ్చరిక!



పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్, తన పేరుతో జరుగుతున్న ఓ మోసంపై అభిమానులను, ప్రజలను అప్రమత్తం చేశారు. ఓ గుర్తుతెలియని వ్యక్తి తన పేరు వాడుకుంటూ పలువురిని సంప్రదిస్తున్నాడని, అతడితో జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు కూడా ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "అత్యంత ముఖ్యమైన హెచ్చరిక" అనే శీర్షికతో ఒక పోస్ట్ పెడుతూ, "9445893273 అనే నంబర్‌ను వాడుతున్న ఒక వ్యక్తి, నేనేనని చెప్పుకుంటూ తప్పుడు ఉద్దేశాలతో పలువురిని సంప్రదిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఆ నంబర్‌కు, నాకు ఎలాంటి సంబంధం లేదు. దాని నుంచి వచ్చే కాల్స్ లేదా మెసేజ్‌లు పూర్తిగా నకిలీవని స్పష్టం చేస్తున్నాను. దయచేసి ఎవరూ స్పందించవద్దు" అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రుక్మిణి హెచ్చరించారు. "ఇలాంటి మోసాలు సైబర్‌క్రైమ్ పరిధిలోకి వస్తాయి. బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఏదైనా సమాచారం కోసం నేరుగా నన్ను లేదా నా టీమ్‌ను సంప్రదించండి. అప్రమత్తంగా, ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండండి" అని ఆమె పేర్కొన్నారు.

### ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు

మరోవైపు రుక్మిణి వసంత్ జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం (#NTRNeel) లో నటిస్తున్నారనే ఊహాగానాలకు తన సమాధానాలతో మరింత బలం చేకూర్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన ఆమె, దర్శకుడు ప్రశాంత్ నీల్‌ను ఒక్క మాటలో వర్ణించమని కోరగా, "జీనియస్" అని సమాధానమిచ్చారు. అదే సంభాషణలో, "మీరు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ సినిమాలో నటిస్తున్నారా?" అని ఒక అభిమాని నేరుగా ప్రశ్నించగా, ఆమె తెలివైన సమాధానమిచ్చారు. "అయ్యో, ఈ సీజన్‌లో అందరికీ తెలిసిన రహస్యం ఇదే కదా? నేను చెప్పాల్సిన దానికంటే మీకే ఎక్కువ తెలుసనుకుంటా!" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. రుక్మిణి అధికారికంగా ధ్రువీకరించకపోయినా, ఆమె మాటలతో ఈ ప్రాజెక్ట్‌లో తన పాత్ర దాదాపు ఖాయమని సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది.

# పెళ్లి విషయంలో

## అలా ఎప్పుడూ ఆలోచించలేదు – ఆనంది!



అందమైన అమ్మాయిని చూడగానే ఎవరైనా సరే కనుముక్కుతీరు బాగుంది అని చెప్పుకుంటారు. ఇక పలువరుస .. నవ్వు .. ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకునేవారుంటారు. ఎలాంటి అలంకరణ లేకపోయినా ఎంతో అందంగా ఉంది .. అసలైన అందమంటే ఇదేకదా అనుకుంటారు. అలాంటి లక్షణాలు కలిగిన కథానాయికగా 'ఆనంది' కనిపిస్తుంది. వరంగల్ కి చెందిన ఆనంది, తెలుగు .. తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. తాజాగా 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె అనేక విషయాలను గురించి మాట్లాడారు. "నా అసలు పేరు రక్షిత. చిన్నప్పటి నుంచి నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. తమిళ సినిమా చేస్తున్న సమయంలో దర్శకుడు ప్రభు సాల్మన్ గారు నా పేరును 'ఆనంది'గా మార్చారు. టీవీకి సంబంధించిన ఒక గేమ్ షో కోసం నన్ను ఓంకార్ గారు పరిచయం చేశారు. ఆ షోలో నన్ను చూసిన దర్శకుడు మారుతి గారు 'ఈ రోజుల్లో' సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అలా నా సినిమా ప్రయాణం మొదలైంది. అయితే ఆ తరువాత తెలుగులో కంటే తమిళంలో ఎక్కువ అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం పాటు సినిమాలు చేస్తానని నేను అనుకోలేదు" అని అన్నారు.

"ఎలాంటి సినిమా నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చాను. స్టార్ స్టేటస్ వచ్చింది గనుక, ఆ కేటగిరికి చెందినవారినే పెళ్లి చేసుకోవాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఒక సినిమా షూటింగు సమయంలో .. సెట్లోనే నేను సొక్రటీస్ ను చూశాను. అప్పుడే మా పరిచయం జరిగింది. అతడి అభిప్రాయాలు .. అభిరుచులు నాకు నచ్చాయి. అలా 23 ఏళ్లకే .. పెద్దల అంగీకారంతోనే మా పెళ్లి జరిగింది. ఇప్పుడు మాకు ఒక బాబు .. వాడి పేరు ప్లేటో" అని చెప్పారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com